# మక్తకు మహర్దశ రోడ్డు మరమత్తు పనులు

- లాల్ సింగ్ తండా నుండి మక్త వరకు మట్టి రోడ్డు పనులు
- ఉప్పరి గడ్డ సర్పంచ్ చందు నాయక్ పై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి03:** పవిత్ర రంజాన్ మాంసం పురస్కరించుకొని లాల్ సింగ్ తండా నుండి మక్త వరకు మట్టి రోడ్డు పనులు చేపట్టినట్లు ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ చందు నాయక్ తెలిపారు. మంగళవారం ఫరూక్ నగర్ మండల పరిధిలోని ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ లో ఉన్న లాల్ సింగ్ తండా నుండి మక్త వరకు సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడంతో పాటు మక్త వరకు మట్టి రోడ్డును చదును చేయించి రాకపోకలకు అనుకూలంగా ఉండే విధంగా తయారు చేశారు. లాల్ సింగ్ తండా నుండి మక్త వరకు రోడ్డుకు మరమత్తులు చేయడంతో ప్రజలు సర్పంచ్ చందు నాయక్ పని తీరుపై హర్ష్యం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజుల నుండి లాల్ సింగ్ తండా నుండి మక్తకు వెళ్లే మట్టి రోడ్డు అద్వానంగా ఉందని, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, దాంతో ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ వెనువెంటనే ఆలోచించకుండా జెసిబి యంత్రాలతో రోడ్డును చదును చేయించి ట్రాక్టర్లతో మట్టి పోయించి రాకపోకలు కొనసాగించారు. దాంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రంజాన్ మాసం పురస్కరించుకొని ప్రతి ముస్లిం మక్త కు వెళ్లి ప్రార్థనలు చేయాల్సి ఉంటుంది ఈ నేపథ్యంలో మరమత్తు పనులు చేయడంతో సర్పంచును ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. గ్రామపంచాయతీలో ఏ సమస్యలు ఉన్న నేనున్నానంటూ సర్పంచ్ తన సొంత ఖర్చులతో పనులు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు తెలియజేశారు. మున్ముందు మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించిన గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం





**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 3:** హోలీ సంబరాలలో పాల్గొన్న గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూగ్రామ పెద్దలు,వివిధ పార్టీ ల నాయకులు,మహిళలు, యువకులతో చిన్నారులతో,వివిధ రంగులతో మోదుగు పూలతో హోలీ వేడుకలు ఘనంగా డీజే చప్పుళ్లతో నిర్వహించారు ఈ కార్యక్రమం లోఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ వరికుప్పల స్వామి, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, చిన్నపాక శ్రీనివాస్, సింగణబోయిన జంగయ్య,మందడి విధ్యాసాగర్ రెడ్డి,మందడి శ్రీధర్ రెడ్డి,కాటపల్లి సిద్ధమ్మ యాదయ్య,రేపాక సత్తయ్య, రాస వెంకటేష్, రవ్వ నర్సింహా, రాజన్నగారి రమేష్,మంటి లింగస్వామి, మంటి రమేష్,గోళ్లేపల్లి యాదయ్య,చిన్నపాక సురేష్, బొల్లనర్సింహా, బొల్ల మచ్చి, కంబాలపల్లి శ్రీశైలం, నక్క వెంకటేష్, కొమ్మగోని సంజీవ,జిట్టబోయినవెంకటేష్, బోనగిరి మధు, వెలిమినేటి నరేష్, బోనగిరి సంజీవ,గర్ధాస్ శ్రీకాంత్, గడ్డం సాయి, గర్ధాస్ వెంకటేష్,నల్ల రమేష్, నల్ల భాస్కర్, నాగు రాము, నాగు ఉపేందర్, నిమ్మగడ్డ పద్మారావ్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

**- నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 3 :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజలందరికీరంగుల పండుగ హోలీ సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ హోలీ మీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం మరియు సంతోషాలను నింపాలని.. ఆకాంక్షిస్తున్నాము. ప్రేమ, స్నేహం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ ప్రజలందరికీ హ్యాపీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .పెండ్యాల హరిప్రసాద్ మేరు సర్పంచ్ గ్రామపంచాయతీ నెక్కొండ.

# ఎఫ్ సిఎన్ (ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్) వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకలు జరుపుకున్న కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి
- చిరునవ్వుతో సేవ... గొప్ప మానవత్వంలో మమకారం





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి03:** చిరునవ్వుతో సేవ చేయడం... గొప్ప మానవత్వంతో మమకారం చూపించడం, అభాగ్యులను అనాధలను తన శ్రేయోభిలాషులకు భావించడం, వారి మంచి చెడులు ఆలోచించి వారికి పట్టెడన్నం పెట్టి ఒక్క పూటైనా కడుపు నింపడం తన పాలిట భాగ్యంగా భావించే గొప్ప మహిళ నాయకురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఈరోజు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా నందిగామ బైపాస్ లింగారెడ్డిగూడెం గ్రామ పరిధిలోని ఎఫ్ సి ఎన్ లో వృద్ధుల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ సి ఎన్ వృద్ధాశ్రమంలోని అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

# నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 3:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వసంతకాల ఆరంభాన్ని, చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచించే ఈ రంగుల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు,కొత్త రంగులు నింపాలని ఆకాంక్షించారు.హోలీ అనేది ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని ఆయన అన్నారు. అందరూ కలిసికట్టుగా ఆనందంతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్రేమ,దయ,కరుణ విలువలను పెంపొందిస్తూ సమాజాన్ని మరింత సామరస్యపూర్వకంగా మార్చాలని సూచించారు.ఇతరులకు లేదా పర్యావరణానికి హాని కలిగించే చర్యలను పూర్తిగా నివారించాలని, సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా వేడుకలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణా, వ్యాపార కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా పండుగను నిర్వహించాలని కోరారు.నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,నాయకులకు, అధికారులకు మరియు అనధికారులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

- తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో రంగుల పండుగ హోలీ సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ హోలీ మీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం మరియు సంతోషా లను నింపాలని.. ఆకాంక్షిస్తున్నాము. ప్రేమ, స్నేహం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, కోరుకుంటూ ఉండాలని, నెక్కొండ మండల ప్రజలందరని కోరుకుంటూ ప్రజలందరికీ హ్యాపీ హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులు సెలవు దినం కావడంతో హోలీ పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ మిత్రులు మాలోత్ దేవేందర్ నాయక్, ముత్తినేని రమేష్, ఊడుగుల శ్రీకాంత్, గడిదాస్ వీరేష్, నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్, మిగతా మిత్రుడు హోలీ పండుగను పురస్కరించుకొని నెక్కొండ మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

### సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా

# హోళీ జరుపుకోవాలి

- నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి




**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ప్రజలకు పోలీసు శాఖ కీలక సూచనలు . హోలీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవాన్ని పాటిస్తూ జరుపుకోవాలి. పర్యావరణ హితమైన సహజ రంగులను మాత్రమే వినియోగించాలి.ఇతరుల అభిమతానికి విరుద్ధంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. హోలీ చందా పేరుతో బలవంతపు వసూళ్లు చేయరాదు, అలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటాము.మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడును. ట్రాఫిక్ నిబంధనలు పాటించి, అతివేగంగా వాహనాలు నడుపరాదు, మైనర్లు వాహనాలు నడుపరాదు.అలాగే చెరువులు, కుంటలు, కాలువల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. శాంతి, వాతావరణంలో హోలీ పండుగను సురక్షితంగా జరుపుకుని పోలీసు శాఖకు సహకరించాలని మనవి.నెక్కొండ మండల ప్రజల అందరికీ హోలీ శుభాకాంక్షలు.

# తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన పాత్రికేయులు...



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 3:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల విశ్వంభర పత్రికా ప్రతినిధి దేవిరెడ్డి సత్తిరెడ్డి, ఆత్మకూర్ (ఎం) మండల క్రైం మిర్రర్ పత్రికా ప్రతినిధి నోముల రవీందర్ రెడ్డి మంగళవారం రోజు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డిని, ఆయన స్వగ్రామం అయిన నల్లగొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, పల్లెపహాడ్ గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# ఆర్థిక సహాయం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 3:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఆవనగంటి గోపాల్ ట 60 అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న జిల్లా బిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల మహేందర్ రెడ్డిలి 10,000 రూపాయలు మరియు గ్రామ సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ 5000 రూపాయలు అవనిగంటి గోపాల్ కుమారుడైన ఆమనగంటి మహేష్ ట గ్రామపంచాయతీ సిబ్బంది ఊ కు ఆర్థిక సాయం అందజేసి గోపాల్ మృతదేహానికి నివాళలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ మరణించడం చాలా బాధాకరమని, ఆవనగంటి మహేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఈడెం శ్రీనివాస్, వార్డు సభ్యులు సండ్ల లింగయ్య మరియు పాశం సతీష్ రెడ్డి జింక శేఖర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 3:** సిరిపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నందిపాటి రామలింగం మరణించినందున గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి 10000 పదివేల రూపాయలు మరియు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి 50 కిలోల బియ్యం 2వ వార్డు సభ్యులు గాదే శంకరయ్య 2000 వేల రూపాయలు మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం 1000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కూనూరు ముత్తయ్య అప్పం శ్రీరాములు పోలెపాక కృష్ణ గంజి శ్రీనివాస్ కూనూరు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## బంజరపల్లి ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

**- బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్**



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామంలో రంగుల పండుగ హోలీ సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ హోలీ మీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం మరియు సంతోషాలను నింపాలని.. ఆకాంక్షిస్తున్నాము. ప్రేమ, స్నేహం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ ఉండాలని కోరుకుంటూప్రజలందరికీ హ్యాపీ హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన బంజరపల్లి సర్పంచ్భూక్య రమేష్ రాథోడ్.

## ఘనంగా తాటిపల్లి శివ కుమార్ జన్మదిన వేడుకలు, హోలీ ఉత్సవాలు

**- తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ నెంబర్ ఘటిక అజయ్ కుమార్**






**తొలి అక్షరం/నెక్కొండ మార్చి3:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల బీ ఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్ వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు వారి తో పాటు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు పత్రిక సోదరులు పలువురు పాల్గొన్నారు.

## ముదిగొండలో కాంగ్రెస్ పార్టీ ప్రభ బండిని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని ముదిగొండ గ్రామం నుండి కొమ్మాల లక్ష్మి నర్సింహా స్వామి జాతర సందర్భంగా నెక్కొండ మండలం ముదిగొండ గ్రామ పార్టీ అధ్యక్షులు అనుముల శ్రీధర్ రెడ్డి, నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభ బండి ని ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి, కుసుమ చెన్నకేశవులు, కొనిజెటి బిక్షపతి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,ముదిగొండ కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి మధు, నవీన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మరిపెడ జర్నలిస్టులకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**డోర్నకల్ /మరిపెడ మార్చ్ 03(తోలి అక్షరం):** మరిపెడ మండలంలోని పలు తండాలో ప్రజలు కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. అనంతరం మరిపెడ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారు మాట్లాడుతూ హోలీ పండుగ విశిష్టతను తెలియజేశారు. వందలాది మంది కుటుంబ సభ్యులు మహిళలతో సహా, చిన్నపిల్లలతో రంగులు వేసుకుంటూ తమదైన శైలిలో శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, తదుపరి ఆనందము ఐక్యతను స్వాగతించడానికి ఈ హోలీ పండుగను జరుపుకుంటారని వారు. ఈ పండుగ ప్రహ్లాదుడు హోలిక కథతో ముడిపడి ఉందని తెలిపారు.చాలా భారతీయ పండుగల మాదిరిగానే హోలీ కి కూడా ప్రకృతిలో లోతైన సంబంధాలు ఉన్నాయని వారు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు అయూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు: తొలి అక్షరం రిపోర్టర్ ప్రవీణ్ ముదిరాజ్




**తొలి అక్షరం/మరిపెడ మార్చి3:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలో రంగుల పండుగ హోలీ సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ హోలీ మీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం మరియు సంతోషాలను నింపాలని.. ఆకాంక్షిస్తున్నాము. ప్రేమ, స్నేహం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని,కోరుకుంటూ ఉండాలని, మరిపెడ మండల కౌన్సిలర్ సభ్యులు బేబీ శ్రీ కోరారు ప్రజలందరికీ హ్యాపీ హోలీ శు భాకాంక్షలు తెలియజేస్తు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న మిత్రులు ఆటో కార్మికులు ప్రజలు సెలవు దినం కావడంతో హోలీ పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ సంబరాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం :వలిగొండ, మార్చ్, 03:** కార్యకర్తలతో రంగులు జల్లుతూ, బ్యాండ్ మేళా మధ్య డాన్సులు చేస్తూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతీ పండగకు ఒక పరమార్థం ఉంటుందని అన్నారు. హోలీ అన్ని రంగుల కలయిక అని, సంతోషం , సామరస్యం తో కేరింతలు కొడుతూ నిర్వహించుకున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణంలో వాడవాడలా బైక్ ల పై తీరుతూ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ హోలీ వేడుకలు నిర్వహించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, బత్తిని సహదేవ్, పాలకూర వెంకన్న, కాసుల వెంకన్న, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి నిర్ణయాన్ని స్వాగతిస్తున్న నోముల శంకర్ పేరెంట్ ప్రభుత్వ పాఠశాల రామన్నపేట



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 3:** విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి మరియు బృందం రాష్ట్ర ప్రభుత్వానికి 432 అంశాలతో కూడిన నివేదిక అందజేయడం జరిగినది ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయుల జీతం తగ్గించడం కాదు రేపు భవిష్యత్తులో వచ్చే టీచర్ల యొక్క వేతనాల్లో మార్పు తీసుకురావాలనికొంతమంది అజ్ఞానులు నివేదిక పూర్తిస్థాయిలో చదువుకుండా ఆకునూరు మురళి పై దుమ్ము పోయడం వారి యొక్క మూర్ఖత్వానికి నిదర్శనం రామన్నపేట మండలంలో సుమారుగా 200 పైగా ఉపాధ్యాయులు ఒక్కొక్కరి జీతం సుమారుగా లక్ష రూపాయల పైన ఉంటుంది. కానీ వారు యూనియన్ సంఘాల పేరుతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా సొంత ఎజెండాతో గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంలో చాలా వెనుకబడి ఉన్నారు కొన్ని గ్రామలలో ఇద్దరు విద్యార్థులు ఇద్దరు టీచర్లు సంవత్సరం ఉపాధ్యాయుల ఖర్చు 24 లక్షలు కనీసం పదిమంది విద్యార్థులను స్కూలుకు తీసుకురావడంలో వీరు విఫలము అయిన కొన్ని హైస్కూలలో విద్యార్థుల సంఖ్య రెండు నుంచి పదిలోపు ఉన్నది అక్కడ వారి యొక్క సంవత్సరం వేతనం సుమారు కోటి రూపాయలకు పైన ఉంటుంది కనీసం ప్రతి గ్రామంలో 20 మంది విద్యార్థులను ఆ యొక్క పాఠశాలల్లో చేర్పించడం లో వీరు పూర్తిస్థాయిలో విఫలం అయినారు. ఎందుకనగా ఆ ప్రభుత్వ పాఠశాలలో చదివేది వారి పిల్లలు కాదు కదా వారి పిల్లలు మాత్రం కాన్వెంట్లో చదవాలి వారు మాత్రం ఎస్సీ ఎస్టీ బీసీ పిల్లలకు చదువు చెప్పాలి లక్షకు పైన ఉంటుంది హైదరాబాదు నుంచి కారులో వస్తా కారులో వెళ్తా ప్రార్థన సమయానికి వస్తే ఎంత రాకుంటే ఎంత వివిధ రకాల సాకులతో ముందుగానే బయలుదేరుతా అన్న ధీమా కొంతమంది ఉపాధ్యాయులు బలంగా ఉండడం వలన నిజమైన ఉపాధ్యాయులకు తీవ్రస్థాయిలో అన్యాయం జరుగుతుంది వాస్తవానికి ప్రస్తుతం ఉన్న టీచర్ల యొక్క శాలరీస్ లో ఎలాంటి మార్పులు ఉండవు. రేపు భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా అప్డేట్ కావాలి అని అంశంలో ఉన్నది

## మనసులను కలిపే పండుగ హోలీ...: జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో మార్చి 03:** మనసులను కలిపే పండుగ హోలీ అని జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ తెలిపారు. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస కార్యాలయం రంగుల కాంతులతో కళకళలాడింది. జిల్లా ఎస్పీ డా శబరీష్ అధికారులు సిబ్బంది వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఉదయం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, హోం గార్డులు సిబ్బంది పరస్పరం సహజసిద్ధమైన రంగులు చల్లుకుని హర్షాతిరేకంతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"హోలీ పండుగ అనేది కేవలం రంగుల పండుగ మాత్రమే కాదు, మనసుల్ని కలిపే పండుగ. మంచి చెడుపై గెలుపు సాధించిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపాలి" అని అన్నారు.అలాగే, నిరంతరం విధుల్లో నిమగ్నమై ప్రజల భద్రత కోసం కృషి చేసే పోలీస్ సిబ్బందికి ఇటువంటి వేడుకలు మానసిక ఉల్లాసాన్ని కలిగించి సేవాభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలు హోలీ వేడుకలను సురక్షితంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పి సత్యనారాయణ, పట్టణ ఎస్ హెచ్ ఓ గట్ల మహేందర్ రెడ్డి, సిఐలు ఎస్ఐలు, హోంగార్డులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

